



# కరపత్రం

SINCE 2014

ఆదివారం నవంబర్ 10 2024 | సంపుటి :0 | సంచిక : 32 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


## ప్రధాని అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే.. మేం నిజాలు చెబుతూనే ఉంటాం: సీఎం రేవంత్



ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.

ముంబయి: మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం కోసం రేవంత్‌రెడ్డి ముంబయి వెళ్లారు. అక్కడి పీసీసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని మోదీ అన్నారు. తెలంగాణలో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల రుణాలు మాఫీ చేశాం. 22 లక్షల మంది రైతులకు రూ.17,829 కోట్లు రుణమాఫీ చేశాం. ఇందుకు సంబంధించి వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధం.

తెలంగాణలో 10 నెలల్లోనే 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. మహారాష్ట్ర భాజపా నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రధాని కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్ధాలు చెబుతున్నారు. ఆయన అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటాం. మహారాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు వచ్చా. ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టాం. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడికి రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు గుజరాత్‌కు వెళ్లాయి. ఇక్కడి ప్రజలను మోసం చేసిన భాజపాను ఎన్నికల్లో ఓడించాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# దళిత బంధు నిధులు విడుదల చేసే వరకూ పోరాటం ఆపను



- నన్ను చంపిననా పర్వాలేదు కానీ దళిత బంధు విడుదల చేయండి
- అంబేద్కర్ విగ్రహం వద్ద కౌశిక్‌రెడ్డి నిరసన
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి






- నా చేయి విరగొట్టినా పర్వాలేదు.. నన్ను చంపినా హుజూరాబాద్ నియోజకవర్గంలోని నా దళితబిడ్డలకు రెండో విడుత దళితబంధు నిధులు విడుదల చేసే వరకు పోరాడుతూనే ఉంటాను అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.
- హుజూరాబాద్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు రెండో విడుత నిధుల కోసం దళిత సోదరులతో కలిసి పాడి కౌశిక్ రెడ్డి నిరసనకు

వివరాలు 2లో

# రాష్ట్రాలకు పర్యటనలా..?

## పాలనను గాలికొదిలేసి వేరే రాష్ట్రాలకు పర్యటనలా..?

పాలనను గాలికొదిలేసి సీఎం, మంత్రులు పక్కరాష్ట్రాలకు వెళ్తున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అలాగే మంత్రులు వారి సొంత శాఖలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కామెంట్స్ చేశారు. మంత్రులు ఉత్తమ్, భట్టి విక్రమార్క, సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని సమస్యలను గాలికి వదిలేసి వేరే రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదినా వేయడం కాదు అని, ఆ వ్యక్తి నిస్సహాయులను ఆదుకున్న సామర్థ్యాన్ని బట్టి అంచనా వేస్తారన్నారు. అత్యంత క్లిష్ట సమయాల్లో రతన్ టాటా తనలోని దేశభక్తిని చాటారన్నారు.



### నాగార్జున సాగర్ వద్ద ఏపీ, తెలంగాణ అధికారుల మధ్య వివాదం

నాగార్జున సాగర్: ఏపీ, తెలంగాణ అధికారుల మధ్య నాగార్జున సాగర్ వద్ద మరోసారి వివాదం చోటుచేసుకుంది. కుడి కాల్వ వాటర్ రీడింగ్ నమోదుకు తెలంగాణ అధికారులు వచ్చారు. వీరిని ఏపీ అధికారులు అడ్డుకోవడంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటనపై కేఆర్ఎంబీ యాజమాన్యానికి తెలంగాణ అధికారులు సమాచారమిచ్చారు. ఇరు రాష్ట్రాల అధికారులకు సాగర్ ఎస్ఈ కృష్ణమోహన్ సర్దిచెప్పారు.

# తెలంగాణలో నవంబర్ 14

## నుంచి కాంగ్రెస్ ప్రజా విజయోత్సవాలు: భట్టి

- కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.



# ఉడిపి హొటల్ .. న్యూ ఉడిపి హొటల్ లాగా ఇవేమీ సర్వేలు?

ప్రత్యేక వ్యాసం

శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్

తెలంగాణ ఏర్పడ్డాక రెండోసారి కుల గణన చేస్తున్నారు. టీఆర్ఎస్ ఏ బిఆర్ ఎస్ ప్రభుత్వం లో 19 ఆగస్టు 2014 న కేసీఆర్ "ఇంటింటి సర్వే" జరిపించాడు.ఇప్పుడు కాంగ్రెస్ ఏర్పడ్డాక నిన్న తేదీ: 9 నవంబర్ 2024 న రేవంత్ రెడ్డి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే" ప్రారంభించాడు.ఈ సర్వేలు రెండూ ఉడిపి హొటల్ పేర్లను తలపిస్తున్నాయి. ఉడిపి హొటల్ లో పనిచేసిన వ్యక్తి న్యూ ఉడిపి హొటల్ అని కొత్త హొటల్ పెట్టుకున్నట్టుగా ఉంది ఈ సర్వే.కర్ణాటక, బిహార్ వంటి రాష్ట్రాలు ఒకసారి కులం లెక్కలు తీయడానికే ఎన్నో ఇబ్బందులు పడితే, తెలంగాణలో రెండుసార్లు కులగణన ఎందుకు చేస్తున్నారు? అసలు మొదటి విడతలో కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే సమాచారం ఏమైంది? అంత హడావుడి చేసి చేపట్టిన ఆ సర్వే ఫలితాలు ఎందుకు బహిర్గతం చేయడం లేదు? 2014 ఆగస్టు 19న తెలంగాణలో ఒక సందడి వాతావరణం ఏర్పడింది. ఆరోజు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే కోసం దేశ విదేశాల్లో స్థిరపడ్డ తెలంగాణ వారంతా పల్లెలకు వచ్చారు.పెట్రోలు బంకులు వంటి నిత్యావసర వ్యాపారాలు కూడా మూసేశారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు సెలవులు పెట్టారు. టిక్కెట్లు దొరకని, డబ్బు పెట్టుకోలేని వారు మహారాష్ట్ర నుంచి సైకిల్ తొక్కుకుంటూ తెలంగాణ వచ్చి సర్వేల్లో పాల్గొన్నారు. లండన్, గల్ఫ్ దేశాల నుంచి విమానాల్లో వచ్చి మరీ సర్వేలో పాల్గొన్నారు.ఆ రోజు సర్వే సమయానికి ఇంట్లో లేకపోతే మనం తెలంగాణ వాళ్లం కాకుండా పోతాం అనేంతగా దాని గురించి ప్రచారం జరిగింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, భూ యాజమాన్య, వృత్తి సంబంధ అంశాలకు సంబంధించిన కచ్చితమైన సమాచారం కావాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు.దీంతో 3.85 లక్షల మంది ప్రభుత్వ సిబ్బందిని ఉపయోగించి, కోటీ ఆరు లక్షల ఫారాలు ప్రింట్ చేసి, తెలంగాణలో ఎవరూ సర్వే మిస్ కాకూడదంటూ భారీ ఎత్తున ప్రచారం చేసి,

3లో



కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 10 2024

# మూసీ అభివృద్ధి పేరుతో జీవన విధ్వంసం

**మూసీ ప్రాజెక్టును అదానీ, మెగా కృష్ణారెడ్డికి అప్పగించే కుట్ర బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్**



సీఎం రేవంత్ తీరుతో రాష్ట్రంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని, మూసీ అభివృద్ధి పేరుతో జీవన విధ్వంసం చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ ఆరోపించారు. శనివారం తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ 40 ఏళ్లకు పైగా ప్రజా జీవితంలో ఉన్నారని ఉద్ఘాటించారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి పాచి కల్లు తాగిన వారి లెక్క మాట్లాడారని మండిపడ్డారు. పదవులను త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని తెలిపారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి మాదిరి గల్లీ రౌడీలు కూడా మాట్లాడరని చెప్పారు. కేసీఆర్ వయసుకు గౌరవం ఇవ్వకుండా నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ బర్త్ డే విషెస్ చెప్పలేదని బాధతో మాట్లాడినట్లు ఉన్నారని చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదని అన్నారు. సీఎం పదవి పోతుందని ఫ్రస్టేషన్‌లో రేవంత్ రెడ్డి ఉన్నారని దెప్పిపొడిచారు. మూసీ అభివృద్ధి చేయొద్దని కేటీఆర్, హరీష్ రావు ఎప్పుడైనా వద్దన్నారా అని నిలదీశారు. మూసీ ప్రాజెక్టును అదానీ, మెగా కృష్ణారెడ్డికి అప్పగించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఏమైనా గంజాయి తాగి మాట్లాడుతున్నారా అని విమర్శించారు. మూసీ అభివృద్ధికి డీపీఆర్ అడిగితే తప్పా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను తిట్టడానికే రేవంత్ రెడ్డి పాదయాత్ర పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డి ఆంధ్రాకు అనుకూలంగా ఉన్నారని విమర్శలు చేశారు. కొరియాలో చింగే చాంగ్ నది విషయంలో అక్కడి ప్రధాని జైలుకు వెళ్లారని అన్నారు. మూసీ నది విషయంలో రేవంత్ రెడ్డి జైలుకు వెళ్తారని చెప్పారు. రేవంత్ రెడ్డిపై సుమోటోగా కేసు పెట్టి జైల్లో పెట్టాలని అన్నారు. కోమటిరెడ్డికి బుద్ధి,జ్ఞానం లేదని మండిపడ్డారు. ఇరవైఏళ్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నకోమటిరెడ్డి ఎన్నడైనా ఫ్లోరైడ్ బాధితులను ఆదుకున్నారా అని ప్రశ్నించారు. జలసాధన సమితి ధర్నాలో కోమటిరెడ్డి ఎప్పుడైనా పాల్గొన్నారా...? అని నిలదీశారు. కోమటిరెడ్డి తెలంగాణ కోసం దొంగ దీక్ష చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి సంకర జాతి భాష మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ భాష ఇది కాదని.. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి తెలుసుకుని మాట్లాడాలని అన్నారు. ఇలాగే మాట్లాడితే తాము చూస్తు ఊరుకోమని దాసోజు శ్రవణ్ హెచ్చరించారు.

# దళిత బంధు నిధులు విడుదల చేసే వరకూ పోరాటం ఆపను

మొదటిపేజీ తరువాయి

శాంతియుతంగా నిరసన చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి దాడికి పాల్పడ్డారు. దీంతో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చేరిన కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇవాళ నా చేయి విరగ్గొట్టినా పర్వా లేదు.. నన్ను చంపినా పర్వాలేదు.. కానీ నా దళిత బిడ్డలకు మాత్రం దళితబంధు ఇవ్వకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణలోని దళిత బిడ్డలకు కేసీఆర్ దళితబంధు ఇస్తే.. ఈ రేవంత్ రెడ్డి రూ. 12 లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేశాడు. నీవు ఇచ్చిన హామీని అమలు చేయమని అడిగితే ఈ విధంగా దాడులు చేయిస్తావా..? లాఠీఛార్జ్ చేయిస్తావా..? అని రేవంత్ రెడ్డిపై కౌశిక్ రెడ్డి నిప్పులు చెరిగారు. నన్ను హత్య చేసేందుకు కుట్ర చేశారు. పోలీసుల కుట్రలను నా దళిత సోదరులు అడ్డుకున్నారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని దళిత సోదరులు పోలీసులతో కొట్లాడిన తర్వాత నన్ను హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. దళిత సోదరులే ఇవాళ నా ప్రాణాలను కాపాడారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

**ఆర్థిక సాయం అడిగితే దాడి చేస్తారా? : కేటీఆర్**

దళితులకు దళితబంధు ఆర్థిక సాయం అడిగితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేస్తారా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడి చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే..? అని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు పోలీసులు పని చేస్తున్నారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పకుండా పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నారు. అరికెపూడి గాంధీతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం



చేశారు. ప్రజల కోసం పోరాడుతున్న కౌశిక్ రెడ్డిపై సీఎం దాడి చేయించారు. దాడులకు పాల్పడే ఇంత పిరికి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ సైనికులు ఎవరూ భయపడరు. కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**కౌశిక్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం : హరీశ్‌రావు**

హుజురాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సహాయం చెల్లించాలని కోరడమే కౌశిక్ రెడ్డి చేసినా తప్పా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? ఇది ప్రజా పాలన కాదు.. రేవంత్ మార్కు రాక్షస పాలన.. కాంగ్రెస్ మార్కు నిరంకుశ పాలన.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ నాటి నిర్బంధ పాలన అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మా ఎమ్మెల్యే ఆరోగ్యం, భద్రత పట్ల పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఇంటింటి సర్వే కోసం పర్యవేక్షణ అధికారులను నియంచిన ప్రభుత్వం

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో కచ్చితత్వంతోపాటు షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జీహెచ్ఎంసీతోపాటు జోనల్ స్థాయిలోనూ ఈ సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకు క్షేత్ర స్థాయిలో సిబ్బందితో సమన్వయం కోసం పర్యవేక్షణ అధికారులను నియమించింది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు.

జీహెచ్ఎంసీ పరిధిలో పర్యవేక్షణ అధికారిగా హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సికింద్రాబాద్, చార్మినార్ జోన్లకు హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ శ్రీవత్సను నియమించారు. ఎల్బీనగర్, ఖైరతాబాద్ జోన్లకు పురపాలక శాఖ ఉప కార్యదర్శి ప్రియాంక, శేరిలింగంపల్లి, కూకట్ పల్లి జోన్లకు జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ పర్యవేక్షించనున్నారు.



జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి ఝార?ండ్ ఎన్నికల అధికారిగా వెళ్లారు. అక్కడి నుంచే సర్వే తీరును ఆయన పరిశీలిస్తున్నారు. దీంతో క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా సర్వే పర్యవేక్షణ బాధ్యతలను సర్ఫరాజ్‌కు అప్పగించారు. జోనల్ కమిషనర్లు, పర్యవేక్షణ అధికారులను సమన్వయం చేసుకుంటూ గ్రేటర్‌లో నిర్దేశించిన గడువులోగా సర్వేను పూర్తి చేయాలని, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు సర్ఫరాజ్ సహకారం అందించాలని ప్రభుత్వం సూచించింది.

# ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎంపీలను వేటాడటంలో భాజపా దిట్ట:

రాంచీ: ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎంపీలను వేటాడటంలో భాజపా దిట్ట అనిjharkhand ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అన్నారు. అలా చేసి ఆ పార్టీ అనేక ప్రభుత్వాలను పడగొట్టిందని ఆరోపించారు. బిహార్ సీఎం నీతీశ్‌కుమార్‌ను ఎన్డీఏలో చేర్చుకోవడం దానికి ఉదాహరణగా పేర్కొన్నారు. రాష్ట్రాలపై జీఎస్టీ విధించి, వారికి ఆదాయ వనరులు లేకుండా చేసి.. పేద రాష్ట్రాల నడ్డి విరిచిందని ఘాటు వ్యాఖ్యలు చేశారుjharkhand రాష్ట్రాన్ని భాజపా రెండు దశాబ్దాలకు సరిపడా పిండేసిందని అన్నారు.

రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి భాజపా పలు ప్రయత్నాలు చేసిందని, అవి బెడిసికొట్టడంతో తనపై కుట్ర పన్ని జైలుకు పంపించిందని సోరెన్ ఆరోపించారు. భాజపా చేసే 'విభజన రాజకీయాలు' రాష్ట్ర ప్రగతిని ఆపలేవని అన్నారు. హిందూ-ముస్లిం పోలరైజేషన్, మత విద్వేషాలు, విభజన రాజకీయాలు మినహా భాజపాకు మరో అజెండా లేదని సీఎం ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్ర మోదీకి పదేపదే లేఖలు రాసినా కేంద్రం నుంచి అందాల్సిన రూ. 1.36 లక్షల కోట్ల బొగ్గు బకాయిలు చెల్లించలేదని.. వాటిని ఎలా పొందాలో తమకు తెలుసని ఆయన పేర్కొన్నారు. మణిపూర్‌లో కంటే jharkhand లో గిరిజనుల పరిస్థితి దారుణంగా ఉందని ప్రధాని చెప్పే మాటలే వారి కుట్రపూరిత ఆలోచనలను తెలియజేస్తున్నాయన్నారు. తమ డబుల్ ఇంజిన్ రాష్ట్రంలో ఏం జరుగుతోందో కూడా ప్రధాని గమనించట్లేదని విమర్శించారు.

ఒక గిరిజన సీఎం jharkhand ముఖ్యమంత్రిగా ఉండడాన్ని భాజపా జీర్ణించుకోలేకపోతోందని సోరెన్ మండిపడ్డారు. రాష్ట్రంలో నెలలతరబడి ఎన్నికల ప్రచారాలు చేస్తున్న సీఎంలు వారి రాష్ట్రాల పరిస్థితులను ఎందుకు పట్టించుకోవట్లేదు అని ఆయన ప్రశ్నించారు. ఝార?ండ్‌లో చొరబాటుదారుల గురించి మాట్లాడే కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ సొంత పార్టీ నేతలు చేసే అవినీతిని, అక్రమాలను ఎందుకు విస్మరిస్తున్నారని సోరెన్ ప్రశ్నించారు. వ్యాపారుల పార్టీగా పేరుపొందిన భాజపా సీబీఐ, ఈడీ వంటి కేంద్ర ఏజెన్సీలను నియంత్రిస్తోందని మండిపడ్డారు. గుజరాత్‌లోని ఓడరేవుల్లో భారీగా మాదకద్రవ్యాలు స్వాధీనం చేసుకోవడంపై ప్రధాని ఎందుకు స్పందించట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ రాష్ట్రంలో యూనిఫాం సివిల్ కోడ్ (యూసీసీ) అమలుచేయాల్సిన అవసరం లేదని అన్నారు.

## తెలంగాణలో నవంబర్ 14 నుంచి కాంగ్రెస్ ప్రజా విజయోత్సవాలు: భట్టి

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మొదలుపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి వరకు ఈ సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భేటీ అనంతరం భట్టి మాట్లాడుతూ.. "ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఉస్మానియా ఆస్పత్రి, స్పోర్ట్స్ వర్సిటీకి శంకుస్థాపన చేస్తాం. 28న పారామెడికల్, 16 నర్సింగ్ కళాశాలలను ప్రారంభిస్తాం. ఉత్సవాల్లో భాగంగా పలు కంపెనీలో ఒప్పందాలు చేసుకుంటాం. గ్రూప్-4కు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తాం. డిసెంబర్ 9న హైదరాబాద్‌లో భారీగా ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తాం" అని తెలిపారు.

## ఆర్టికల్ 370 అంటే కాంగ్రెస్‌కు ఎందుకంత ప్రేమ?: ప్రధాని మోదీ



మొదటిపేజీ తరువాయి

నాందేడ్: మహారాష్ట్ర ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా నాందేడ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. ఆర్టికల్ 370 ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడుతోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రశ్నించారు. మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతి కూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని తీసుకొస్తుందన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడీ అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని..నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ..రాజ్యంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు.

అభివృద్ధి చెందిన దేశాల వరుసలో భారత్‌ను నిలబెట్టడానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని..ఇది దేశ ప్రజలకు తెలుసని అందుకే అన్ని రాష్ట్రాల ప్రజలు భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిస్తున్నారని తెలిపారు. హరియాణా ఎన్నికల్లో జరిగిందే మహారాష్ట్రలోనూ పునరావృతం అవుతుందని మోదీ పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే మహిళా సాధికారతే లక్ష్యంగా మరిన్ని పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

288 శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు.

# పాలనను గాలికొదిలేసి వేరే రాష్ట్రాలకు పర్యటనలా..?

కోట్లాది మంది భారతీయుల ఆ దేశభక్తిని ప్రత్యక్షంగా తిలకించినట్లు చెప్పారు. ముంబై దాడుల తర్వాత తాజ్ హోటల్ రీఓపెన్ చేసిన తీరు దేశానికి మేలుకొలుపు వంటిదన్నారు. భారత్ ఐక్యంగా ఉన్నదని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ పోరాటాన్ని ప్రదర్శించినట్లు మోదీ తెలిపారు. రతన్ వ్యక్తిగతంగా తనకు ఎన్నో ఏళ్లుగా తెలుసు అని, గుజరాత్‌లో కలిసి పనిచేశామన్నారు. అక్కడ ఆయన ఎన్నో ప్రాజెక్టుల్లో పెట్టుబడి పెట్టినట్లు చెప్పారు. కొన్ని రోజుల క్రితం స్పెయిన్ ప్రెసిడెంట్‌తో కలిసి వడోదరలో సీ-295 విమాన తయారీ కాంప్లెక్స్‌ను ఓపెన్ చేసినట్లు తెలిపారు. రతన్ టాటానే ఆ కాంప్లెక్స్ గురించి ప్లాన్ వేశారన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ కాంప్లెక్స్ ఓపెనింగ్ సమయంలో రతన్ లేకపోవడం శోచనీయమన్నారు.

రతన్ టాటా తనకు రెగ్యులర్‌గా లేఖలు రాసేవారన్నారు. ప్రభుత్వ పాలన అయినా లేక శుభాకాంక్షల సందేశాలైనా.. ఆయన క్రమంగా లేఖలు రాసేవారని ప్రధాని తెలిపారు. తమ సర్కారు చేపట్టిన స్వచ్ఛ భారత్ మిషన్‌కు రతన్ టాటా మంచి సపోర్టు ఇచ్చినట్లు తెలిపారు. దేశ ప్రగతిలో పరిశుభ్రత, స్వచ్ఛత, శానిటేషన్ చాలా కీలకమైనవని రతన్ నమ్మేవారన్నారు. హెల్త్‌కేర్ అంశంలోనూ ఆయన రాజీలేని పోరాటం చేశారన్నారు. క్యాన్సర్‌పై పోరాటంలో భాగంగా అస్సాంలో అనేక ఆస్పత్రులను ఓపెన్ చేసినట్లు చెప్పారు. ఆరోగ్యం, క్యాన్సర్ చికిత్స అందుబాటులోకి తెవాలన్న ఆశయం రతన్‌లో ఉన్నట్లు తెలిపారు. భారత్‌ను ఉత్తమ ప్రదేశంగా తీర్చిదిద్దిన ఆయన పట్ల రాబోయే తరాలు కృతజ్ఞతతో ఉంటారన్నారు.

# పట్టాలు తప్పిన సికింద్రాబాద్-శాలీమార్ ఎక్స్‌ప్రెస్



హైదరాబాద్: సికింద్రాబాద్-శాలీమార్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం తప్పింది. ఈ వీక్లీ స్పెషల్ రైలుకు చెందిన మూడు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని సౌత్-ఈస్టర్న్ రైల్వే సీపీఆర్‌వో వెల్లడించారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాకు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్పూర్ స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు మధ్య ట్రాక్ నుంచి వెలుపలి ట్రాక్‌కు మారుతుండగా ప్రమాదవశాత్తూ మూడు బోగీలు పట్టాలు తప్పాయి. వీటిలో రెండు ప్రయాణికుల బోగీలు కాగా.. ఒక పార్సిల్ వ్యాన్ అని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికులను బస్సుల్లో కోల్‌కతాకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు.

## అవినీతి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం: కేటీఆర్

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గంలోని పనుల టెండర్ల ద్వారా ప్రభుత్వ అవినీతి బయటపడిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఎక్కువ కోట్ చేసిన అనుకూల కంపెనీలకు టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు. రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంటే రూ.4,350 కోట్ల ప్రజాధనాన్ని కొందరికి అప్పగించారని చెప్పారు. అవినీతి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు.



# ఉడిపి హొటల్ .. న్యూ ఉడిపి హొటల్ లాగా ఇవేమీ సర్వేలు?

మొదటిపేజీ తరువాయి

8 అంశాలపై 94 ప్రశ్నలతో విస్తృతంగా చేసిన సర్వే అది.ఆ సర్వేలో కోటి మూడు లక్షల కుటుంబాలు పాల్గొన్నాయని అంచనా. దీని కోసం ప్రత్యేక సాఫ్ట్ వేర్ రూపొందించి, దాదాపు 25 వేల మంది డేటా ఎంట్రీ సిబ్బందిని ఉపయోగించి, మనుషులకున్న భూముల నుంచి రోగాల వరకూ సమాచారం సేకరించి, క్రోడీకరించి, వాడుకోవడానికి వీలుగా భద్రపరిచారు.

## సర్వే కోసం పెట్టిన ఖర్చు ఎంత?

భారతదేశ చరిత్రలో ఎక్కడా ఇంత పకడ్బందీగా, ఇంత విస్తృతంగా, ఒకేరోజు సర్వే జరగలేదని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ తమ శిక్షణా తరగతుల్లో చెప్పేంతగా జరిగిన సర్వే అది. లిమ్కా బుక్ రికార్డులకూ ఎక్కిన సర్వే అది. ప్రభుత్వ రంగ సాఫ్ట్ వేర్, డేటా ఇన్ఫర్మేటిక్స్ విభాగం వారికి అయితే అదొక కేస్ స్టడీగా నిలిచిపోయింది ఆ సర్వే.

**ఈ సర్వేపై కోర్టుల్లో పదుల సంఖ్యలో కేసులు కూడా వేశారు.**

ఆ సర్వేల ఫారాల ప్రింటింగుకే 6 కోట్లరూపాయలు ఖర్చయింది. డేటా ఎంట్రీకి కాలేజీల గదులు వాడుకున్నారు. సర్వే చేసిన వారంతా ప్రభుత్వ సిబ్బంది కాబట్టి అదనపు ఖర్చు లేదు. సిబ్బంది జీతాలు, డేటా స్టోరేజీ, డేటా ఎంట్రీలు మినహా మొత్తంమ్మీద 34 కోట్ల వరకూ ఖర్చు అయిందని ఎంసీఆర్ హెచ్ఆర్డీ అంచనా.

**అయితే, ఈ సర్వే కోసం ఎంత ఖర్చు చేశారో అప్పటి ప్రభుత్వం ఇంతవరకూ వెల్లడించలేదు.**

**పాత నివేదిక బుట్ట దాఖలేనా !**
**పాత నివేదిక ఎక్కడనే ప్రశ్నకు సమాధానం ఎవరికీ తెలియదు???.**

"ఆ సర్వేపై కోర్టులో కేసులు ఉండటం వల్లనే బీఆర్ఎస్ పార్టీ బయట పెట్టలేదు. కోర్టులే సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని చెప్పాయి. కానీ ఆ సమాచారాన్ని ప్రభుత్వం తన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం విస్తృతంగా ఉపయోగించింది. దేశంలో ఎవరూ పెట్టనన్ని పథకాలు తెలంగాణలో ప్రారంభం కావడానికి అదే కారణం. గొర్లు, బర్లు నుంచి రైతు బంధు వరకూ పథకాలన్నీ ఆ సర్వే వల్లనే వచ్చాయి. దానివల్లే తెలంగాణలో తలసరి ఆదాయం పెరిగింది" అని బీఆర్ఎస్ నాయకులు డప్పులు వాయించారు.అప్పటి కేసీఆర్ ప్రభుత్వం కాని, ఇప్పటి రేవంత్ ప్రభుత్వం కాని ఆ సర్వే సమాచారం బయట పెట్టలేదు. గతంలో ఆ సర్వే గురించి ఎన్నోసార్లు మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పుడు దాని గురించి మాట్లాడటం మానేసి, మళ్లీ అలాంటి సర్వేనే మొదలు పెట్టారు.ఇదంతా ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న హడావుడి అని బీజేపీ నాయకులువిమర్శిస్తున్నారు."కేసీఆర్ పాలనలో సమగ్ర సర్వే పేరుతో ఒకటి చేయించారు. ఆ రిపోర్ట్ ఏమైంది? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆ రిపోర్టును బయటపెట్టవచ్చు కదా. ఒక రిపోర్ట్ ఉండగా మళ్లీ బీసీ గణన ఎందుకు, కులాలు మారతాయా? ఇదంతా టైమ్ పాస్ వ్యవహారం" అని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు .

## ఈ సర్వే తో బీసీలకు లాభమా?

సర్వే విషయంలో ఎన్ని విమర్శలు వచ్చినా కాంగ్రెస్ మాత్రం ముందుకు వెళ్ళాలని నిర్ణయించింది. అంతే కాదు, ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికీ, పార్టీ పరంగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేయడం ప్రారంభించింది. స్వయంగా రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి, ఈ కార్యక్రమంపై దేశవ్యాప్తంగా చర్చ జరిగేలా చేశారు.ప్రభుత్వ విధానాల కోసమే సర్వే అని అప్పట్లో కేసీఆర్ చెబితే, స్థానిక సంస్థల రిజర్వేషన్లు తేల్చడం కోసం సర్వే అని ఇప్పుడు రేవంత్ చెబుతున్నారు.స్థానిక సంస్థల రిజర్వేషన్లపై హైకోర్టు కేసులు, గతంలో దీనిపై కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, జాతీయ స్థాయిలో కులగణనపై కాంగ్రెస్ పార్టీ విధానం అన్నీ కలగలసి కొత్త సర్వే ప్రారంభించేలా చేసాయి.

"సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి, కుల గణన సర్వే ప్రభుత్వం బాధ్యతగా భావించింది. మా చిత్తశుద్ధికి ఇది నిదర్శనం. దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడం మన కర్తవ్యం. కులగణన పూర్తి చేసి బీసీలకు న్యాయంగా అందాల్సిన రిజర్వేషన్లు అందిస్తాం. కులగణనను 2025 జనగణనలో పరిగణనలోకి తీసుకోవాలని ఈ వేదికపై తీర్మానం చేస్తున్నాం" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## వలసలపై సమాచారం ఉందా?

"గతంలో చేసిన సర్వేని ఈ ప్రభుత్వం వాడుకోవచ్చు. కానీ అలా చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందని రేవంత్ భయం. రిజర్వేషన్ కేసుల విషయంలో కోర్టులకు కేసీఆర్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే డేటా ఇస్తే సరిపోతుంది. కానీ కేసీఆర్ హయాంలో వచ్చిన డేటా ఆధారంగా తాను నిర్ణయాలు తీసుకోకూడదన్న కారణంతోనే కొత్త సర్వే చేపట్టారు. ఈ సర్వే లోపభూయిష్టమైనది. ఇది కోర్టుల్లో నిలబడని సర్వే" అని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

రేపు ఎవరన్నా కోర్టులో కేసు వేస్తే ఈ సర్వే ఫలితాలు కూడా కోల్డ్ స్టోరేజీలో పెట్టవలసి వస్తుంది. 1930 ల నాటి కుల గణన ఆధారంగా బీసీ రిజర్వేషన్ 27 శాతం అని 1990లలో మండల్ కమిషన్ ఖరారు చేసిందని, అదేవిధంగా 2014 లెక్కల ఆధారంగా 2024లో రిజర్వేషన్లు ఖరారు చేయలేరా? ఇది కేవలం కంటి తుడుపు సర్వే. బీసీలను మభ్య పెట్టడానికి తప్ప, వారికి లాభం చేకూర్చడానికి కాదు" అన్నారు బండి సంజయ్.ఈ తాజా సర్వేకు కూడా కోర్టు తీర్పు ముప్పు ఉందని, లీగల్‌గా అంత పకడ్బందీగా లేదని బీజేపీ నాయకులు అంటున్నారు."గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా సమగ్ర కుటుంబ సర్వే పేరిట వివరాలు సేకరించారు. ఆ వివరాలు నాడు కేసీఆర్ బయటపెట్టలేదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కుటుంబానికి ప్రయోజనం చేకూర్చేందుకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే సంక్షేమ పథకాలు వర్తింపజేసేలా సర్వే చేపడుతున్నట్లుగా కనిపిస్తోంది. కుల గణన సర్వే రిపోర్టుకు సంబంధించి కోర్టులో ఇబ్బందులు తలెత్తితే దోషులు కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి మాత్రమే" అని బీజేపీ నాయకులు అంటున్నారు.అయితే బీసీల సామాజిక స్థితిని అంచనా వేయడంలో ఈ రెండూ సర్వేలూ వృథా ప్రయాసే అంటున్నారు విశ్లేషకులు.

"బీఆర్ఎస్ సర్వే సమాచారం బయట పెట్టకపోవడానికి హైకోర్టు కేసు ఒక సాకు మాత్రమే, అనధికారికంగా ఆ సమాచారం చాలా మందికి ఇచ్చారు. పైగా అది అశాస్త్రీయ సమాచారం. ఇక రేవంత్ చేపడుతున్న సర్వేలో ప్రశ్నలు కూడా అశాస్త్రీయమే. బీసీల్లో ఏ తరం వారు ఎందరు చదువుకున్నారు? అనే సమాచారం అందులో లేదు. ఎందరు వలస పోతున్నారు అనే సమాచారం కూడా అందులో లేదు. హడావుడిగా చేస్తున్నారు. ఈ రెండు సర్వేలతో బీసీల నిజమైన స్థితిగతులు తేలవు. ఇందులో ఉపకులం ప్రస్తావన లేదు. రాహుల్ చెప్పారని చేస్తున్నారు తప్ప రేవంత్‌కి

## సమగ్ర సర్వే కి సహకరించండి..మాజీ బోర్డ్ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్

**కరపత్రం / కంటోన్మెంట్**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే కి ప్రజలందరు సహకరించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సూచించారు.శనివారం సమగ్ర సర్వే ఎన్యుమరేటర్లు జంపన ప్రతాప్ నివాసంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ సర్వే కోసం ఇంటికి వచ్చిన అధికారులపై దాడులు చేయకుండా వారు అడిగిన వివరాలను తెలపాలని కోరారు. సర్వే ఎన్యుమరేటర్లు కూడ ఇళ్లకు వెళ్ళినప్పుడు ఇంటి వారితో మర్యాదగా ప్రవర్తించాలని. సర్వే ను సక్రమంగా చేయాలని అన్నారు. తమ కుటుంబ సభ్యులతో పాటు సోదరుడి కుటుంబ సభ్యుల వివరాలు, ఇతర వివరాలను తెలిపామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధఫెదార్ విజయ్, ఎన్యుమరేటర్లు పుష్పలత,అనూష పాల్గొన్నారు.

## హౌస్ లిస్టింగ్ సర్వే సమగ్ర కుటుంబ సర్వే దిగ్విజయంగా నిర్వహించాలి

**:- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**భువనగిరి కరపత్రం (ప్రతినిధి):-**
హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించాలని అదే ఉత్సాహంతో సమగ్ర కుటుంబ సర్వే పూర్తి అయ్యేవరకు పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకుని వెళ్లారని, ఇదే రీతిలో సమగ్ర కుటుంబ సర్వేను కూడా కోరారు. జిల్లాలో ప్రాజెక్టడ్ హౌస్ హోల్డ్ 247356,ఉండగా ఇప్పుడు 255713 ఇండ్ల కు స్టిక్కర్ వేయడం జరిగిందన్నారు. ఈ సర్వే లో 178 మంది అధికారులను ఫీల్డ్ మీద ఉంచడం జరిగిందని . 1782 ఎన్నిమరేటర్లు సర్వే ప్రక్రియ లో ముమ్మరంగా పాల్గొనడం జరిగిందన్నారు . 10 మంది ఎన్యుమరేటర్ కు ఒక సూపర్వైజర్ గా విధులు నిర్వహించారన్నారు . 178 మంది సూపర్వైజర్లు ఈ సర్వేలో పాల్గొన్నారు. ప్రతి మండలానికి ఒక జిల్లా అధికారిని నియమించడం జరిగిందన్నారు. ఎన్యూమరేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని,విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండా సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం లాంటిది

**:-ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్ కరపత్రం (ప్రతినిధి):-**
సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ సర్కిల్లోని ఉప్పల్, చిలుకానగర్, రామంతాపూర్ ప్రాంతాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షామిలి రూ.60వేలు, ఎం.శ్రీనివాసులు రూ.55వేలు, రియాజుద్దీన్ రూ.60వేలు, షాహీం హమిద్ రూ.60వేలు, భారతి రూ.60వేలు, అనూష రూ.60వేలు, రామచందర్‌రెడ్డి రూ.60వేలు, మల్లేష్ రూ.60వేలు, శృతి రూ.60వేల చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగం రెడ్డి ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి ,నల్లవెలి మహేష్ ముదిరాజ్ అస్లాం ,మేకల మధు ,తుమ్మల రాజేందర్ రెడ్డి ,కిరణ్ ,వాహెద్ ,పాల్గొన్నారు.

## హైద్రాబాద్ ఉత్తరం వైపు మేడ్చల్ వరకు మెట్రో రైలు కావాలి







**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి మేడ్చల్**
మేడ్చల్ వరకు మెట్రో రైల్ కావాలని మేడ్చల్ మెట్రో సాధన సమితి డిమాండ్ చేసింది. నగరానికి ఉత్తర భాగంలో ఉన్న మేడ్చల్ శామీర్‌పేట్ ప్రాంతాలకు మెట్రో రైలు పొడిగించాలని మేడ్చల్ మెట్రో సాధన సమితి ప్రతినిధులు నిన్న జీడిమెట్ల గాంధీ విగ్రహం సెంటర్ వద్ద ప్లకార్డులు, ఫ్లెక్సీలు పట్టుకుని నిరసన చేపట్టారు.గత రెండు నెలలుగా పేట్ బషీరాబాద్,కొంపల్లి,కుత్బుల్లాపూర్,జీడిమెట్ల, బోయిన్ పల్లి ప్రాంతాల ప్రజలు నిరవధికంగా ధర్నాలు చేస్తున్నారు. కుతుబుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ వివేకానంద కూడా ఒకరోజు ధర్నాలో పాల్గొన్నారు.సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, వ్యాపారులు,విద్యార్థులు, ఇతర ప్రైవేట్ ఉద్యోగులు ఆడా మగ కలిసి ఆందోళనలు చేస్తున్నారు. నేషనల్ హైవే తో ముడిపడి ఉన్న ఈ ప్రాంతం అధిక ట్రాఫిక్ తో సతమతమవుతున్నదని మెట్రో సాధన సమితి అధ్యక్షుడు సంపత్ రెడ్డి అన్నారు.ఈ ట్రాఫిక్ బాధలనుండి ఉపశమనం కొరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జి లు సరిపోవని, వెంటనే మెట్రో రైల్ నగర ఉత్తర భాగమైన మేడ్చల్ వరకు విస్తరించాలని ఈ ఏరియా ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జై భారత్ నగర్ లో నెలకొన్న పలు సమస్యలు.

**అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి అధికారులతో, కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించిన గౌరవ కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాస రావు.వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి అధికారులతో, కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించిన గౌరవ కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాస రావు**









**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి. నవంబర్ 9**
ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ జై భారత్ నగర్ కాలనీ వాసులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను పరిగణలోకి తీసుకోని, వారి విజ్ఞప్తి మేరకు కాలనీలలో పాదయాత్ర చేపట్టడం జరిగినది అని, ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, సంతులిత, సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అదేవిధంగా డివిజన్ లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్ కాలనీ వాసులు కుమార స్వామి, మహేష్, ప్రభాకర్ రావు, సాంబశివరావు, సురేష్, వెంకటేష్, శ్రీనివాస రావు, సరంగా పాణి, కృష్ణ రావు, నర్సయ్య రాఘవేంద్ర రావు, భాస్కర్ రెడ్డి, శ్రీధర్, నాయకులు నిరంజన్ గౌడ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.


# అలాంటి పాత్రలకు దూరంగా ఉంటాను



**'సిటడెల్: హనీ బన్నీ' వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకువచ్చి అందరినీ మరోసారి ఆకట్టుకున్నారు నటి సమంత. సినిమాల్లో మహిళల పాత్రల గురించి తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. వారికి తక్కువ ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మహిళలకు గుర్తింపువచ్చేలా చేయడం నటిగా తన బాధ్యత అని అన్నారు.**


"ప్రేక్షకులు అన్ని విషయాలను గమనిస్తారు. అందుకే ఏం చేసినా బాధ్యతగా చేయాల్సి ఉంటుంది. నేను ఒక విషయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు దానికి సంబంధించిన పూర్తి బాధ్యత నాపై ఉంటుంది. అందుకే పాత్రలను ఎంచుకునే సమయంలో ఎన్నో విషయాల గురించి ఆలోచించి ఎంపిక చేసుకుంటా. ప్రస్తుత సమాజంలో మహిళలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఉండాలని భావిస్తున్నా. సినిమాల్లో కూడా రెండు, మూడు సన్నివేశాలకే పరిమితమయ్యే పాత్రలకు దూరంగా ఉంటాను. అలాగే నేను చేసే ప్రకటనల విషయంలోనూ ఆలోచిస్తాను. 'సిటడెల్: హనీ బన్నీ'లో నటించడం నాకు సవాలుగా అనిపించింది. హీరోకు సమానమైన పాత్ర. యాక్షన్ సన్నివేశాల్లోనూ హీరోతో సమానంగా చేశా. కానీ, ఇలాంటి అవకాశాలు అరుదుగా వస్తాయి. ఇలాంటి వాటికోసం నటీమణులు చాలామంది ఎదురుచూస్తున్నారు. నాకు ఎన్నో అవకాశాలు వచ్చినా.. కొన్నింటినే ఎంచుకున్నాను. నాకు వచ్చిన ఆఫర్లకు, నేను చేసిన సినిమాలకు మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది" అని సమంత చెప్పారు.సమంత నటించిన 'సిటడెల్: హనీ బన్నీ' ప్రస్తుతం 'అమెజాన్ ప్రైమ్ వీడియో' వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ప్రియాంకా చోప్రా నటించిన హాలీవుడ్ సిరీస్ 'సిటడెల్'కు ఇది ఇండియన్ వెర్షన్. ఇందులో సమంత నటనపై సినీ ప్రముఖులు కూడా ప్రశంసలు కురిపించారు.

# అరకులో సంక్రాంతికి..




'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రీకరణ చివరి దశకు చేరుకుంది. విడుదల సంక్రాంతికే ఖరారు కావడంతో ఆ మేరకు చకచకా సినిమా ముస్తాబవుతోంది. అరకులో చివరి షెడ్యూల్‌ని శుక్రవారం ప్రారంభించారు. ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు వెంకటేశ్ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ కథానాయికలు. దిల్‌రాజు సమర్పణలో, శిరీశ్ నిర్మిస్తున్నారు. నేర నేపథ్యంతో కూడిన ఈ కథలో ప్రేమకోణం కూడా కీలకమని, ముగ్గురి మధ్య సాగే ఆ కథ ప్రేక్షకులకు మంచి వినోదాన్ని పంచుతుందని సినీ వర్గాలు తెలిపాయి. శుక్రవారం ఓ వీడియోని విడుదల చేసింది చిత్రబృందం. అరకులో సెట్‌కి చేరుకున్న వెంకటేశ్‌కి పాఠశాల విద్యార్థులు ఆహ్వానం పలకడం, వారితో కలిసి వెంకీ సరదాగా గడపడం అందులో కనిపించింది. ఉపేంద్ర లిమాయే, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, నరేశ్, వీటీవీ గణేశ్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయిశ్రీనివాస్, ఆనంద్‌రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేశ్ బాలరాజ్, ప్రదీఫ్ కబ్రా, చిట్టి తదితరులు నటిస్తున్నారు

# హిరాణీ దర్శకత్వంలో విక్కీ?



కథ ఏదైనా దానికి భావోద్వేగాల్ని జోడించి ప్రేక్షకుల్ని మెప్పించే దర్శకుడు రాజ్‌కుమార్ హిరాణి... ఇప్పుడు తన రాబోయే ప్రాజెక్టు కోసం బాలీవుడ్ కథానాయకుడు విక్కీ కౌశల్‌తో చేతులు కలిపారా? అంటే అవుననే అంటున్నాయి సినీవర్గాలు. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ పనులు ఇప్పటికే మొదలైనట్లు సమాచారం. "రాజ్‌కుమార్ తెరకెక్కించిన 'సంజు', 'డంకీ' చిత్రాల్లో ఓ కీలక పాత్రలో మెరిశారు విక్కీ కౌశల్. ఈ చిత్రాల్లో ఆయన నటనను మెచ్చిన దర్శకుడు.. విక్కీ కోసం ప్రత్యేకంగా ఓ కథను సిద్ధం చేస్తున్నారు. వీరిద్దరి కలయికలో పూర్తిస్థాయిలో రాబోతున్న మొదటి చిత్రమిది. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నార"ని విక్కీ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆయన నటించిన 'ఛావా' విడుదలకు సిద్ధంగా ఉంది.

# అది మంచి సినిమా.. కానీ ఆ విషయం నచ్చదు



మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథను ఆధారంగా చేసుకొని తెరకెక్కిన చిత్రం 'అమరన్'. దీపావళి కానుకగా విడుదలైన ఈ చిత్రం తమిళం, తెలుగుతోపాటు హిందీలోనూ ఘన విజయాన్ని అందుకుంది. ఇదిలాఉండగా, ఈ చిత్రాన్ని దాదాపు మూడేళ్ల క్రితం విడుదలైన 'షేర్షా' తో పోలుస్తూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు. దీనిపై 'అమరన్' నటుడు శివ కార్తికేయన్ స్పందించారు. పోల్చి చూడటం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి దీనిని అద్భుతంగా తెరకెక్కించారని చెప్పారు."'షేర్షా' మంచి సినిమా. కానీ ఈవిధంగా పోల్చి చూడటం నాకు నచ్చదు. ఈ రెండు కథలు ఒకేలా ఉన్నాయా? లేదా? ఏది గొప్పగా ఉంది? అనేది ముఖ్యం కాదు. ముకుంద్ – ఇందు ప్రేమను తెలియజేస్తూ 'అమరన్' తెరకెక్కించాం. ఈ దేశం కోసం ముకుంద్ ఎంతలా పోరాటం చేశారో.. ఇందు ఆయన్ని ఎంత ప్రేమించిందనే అంశాలను చూపించాం. వారి మధ్య ఉన్న నిజమైన ఆత్మీయత, ప్రేమను చూపించడమే మా తొలి ప్రాధాన్యం. ఈ ప్రేమే ప్రేక్షకులను అలరించింది" అని శివ కార్తికేయన్ చెప్పారు. దీనిని తెరకెక్కించడానికి రాజ్‌కుమార్ ఎంతో రీసెర్చ్ చేశాడని అన్నారు. "దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి రచన ఎంతో స్వచ్ఛమైనది. ఆర్మీ నేపథ్యంలో ఇప్పటివరకూ ఎన్నో చిత్రాలు వచ్చాయి. వాటితో ఎలాంటి సంబంధం లేకుండా విభిన్నంగా దీనిని తెరకెక్కించారాయన" అని తెలిపారు.శివ కార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటించిన చిత్రం 'అమరన్'. కమల్‌హాసన్ దీనిని నిర్మించారు. ఆర్మీ అధికారిగా శివ కార్తికేయన్ ప్రదర్శనను సినీ ప్రియులు మెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా సాయిపల్లవి రోల్ అందరి హృదయాలను హత్తుకుంది. సినిమా క్లైమాక్స్‌లో తన ప్రదర్శనతో ఆమె ప్రేక్షకులతో కన్నీరు పెట్టించారు. 'షేర్షా' విషయానికి వస్తే.. 2021లో ఇది విడుదలైంది. సిద్ధార్థ్ మల్హోత్ర, కియారా అద్వాణీ జంటగా నటించారు. పరమ్ వీర్ చక్ర అవార్డు పొందిన కెప్టెన్ విక్రమ్ భాత్రా జీవిత కథ ఆధారంగా దీనిని రూపొందించారు. విష్ణు వర్ధన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మంచి విజయాన్ని సొంతం చేసుకుంది.

# ప్రభాస్ లుక్ లీక్.. స్పందించిన 'కన్నప్ప' టీమ్

**మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఫాంటసీ డ్రామా 'కన్నప్ప'. ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వంలో ఇది తెరకెక్కుతోంది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రానున్న ఈ చిత్రం నుంచి ప్రభాస్ లుక్ లీకైన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై చిత్రబృందం ప్రేక్షకులకు ఓ విజ్ఞప్తి చేసింది. ఆ ఫొటోను లీక్ చేసిన వారిని కనిపెడితే రూ.5 లక్షల బహుమానం ఇస్తామని వెల్లడించింది.**



"కన్నప్ప' కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా మేము మా ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్నాం. రెండు సంవత్సరాల నుంచి ఈ ప్రాజెక్ట్ పనులు జరుగుతున్నాయి. దీనికోసం మా టీమ్ నిరంతరం కృషి చేస్తోంది. ఇలాంటి సమయంలో 'కన్నప్ప' నుంచి ఒక్క ఫొటో అనధికారికంగా లీక్ అయినందుకు బాధపడుతున్నాం. ఈ లీక్ మా కష్టాన్ని మాత్రమే కాదు.. ఈ ప్రాజెక్ట్ కోసం నిరంతరం కృషి చేస్తున్న రెండు వేల మంది వీఎఫ్‌ఎక్స్ కళాకారుల జీవితాలను కూడా ప్రభావితం చేస్తోంది. ఈ ఫొటో బయటకు ఎలా వెళ్లిందనే విషయంపై మేము పోలీస్ కేసు పెట్టాము. దయచేసి ఈ ఫొటోను ఎవరూ షేర్ చేయొద్దని మనవి. దీన్ని షేర్ చేసిన వారు చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అలాగే ఈ ఫొటోను లీక్ చేసిన వ్యక్తిని కనిపెట్టినవారికి రూ. 5 లక్షలు బహుమానం అందిస్తాం. మీరందరూ మాకు సహకరిస్తారని ఆశిస్తున్నాం. మీ మద్దతుకు ధన్యవాదాలు' అని ఓ నోట్‌ను విడుదల చేసింది. 'కన్నప్ప' విషయానికొస్తే.. మంచు విష్ణు టైటిల్ పాత్రలో ముఖేశ్‌కుమార్ సింగ్ దర్శకత్వంలో రానున్న పాన్ ఇండియా చిత్రమిది. మోహన్‌బాబు నిర్మిస్తున్నారు. ప్రీతి ముకుందన్ కథానాయిక. ప్రభాస్, అక్షయ్ కుమార్, శరత్‌కుమార్, మోహన్‌లాల్ తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. దీని షూటింగ్ దాదాపుగా పూర్తయింది. ఇందులో శివుడి పాత్రలో అక్షయ్ కుమార్.. నంది పాత్రలో ప్రభాస్ కనిపించనున్నట్లు సమాచారం.